


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

గురువారం | 30 | ఏప్రిల్ | 2026 | పేజీలు: 08




కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించడం ఎంతో శు భపరిణామమని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు ఆ స్వామిని దర్శించుకునే సందర్భంలో స్థానికంగా ఆలయం నిర్మించుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో మేలు చేస్తుందన్నారు. పార్క్ అభివృద్ధి కోసం రూ.70 లక్షలతో పనులు ప్రారంభించామని, ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు ఇదే పార్కులో కాలనీవాసులు సుమారు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న ఈ దేవాలయానికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.



# దేవాలయాలతో ఆధ్యాత్మికతకు చోటు

### భక్తి భావంతో ఆత్మీయత.. ఐక్యత

### ఆనందకరమైన జీవితం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





నల్గొండ, అక్షిత ప్రతినిధి : దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైనవాతావరణాన్ని కల్పిస్తుందని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్లగొండ పట్టణంలోని 41వ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ కాలనీ పార్క్‌లో నూతనంగా నిర్మించనున్న శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించడం ఎంతో శు భపరిణామమని అన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు ఆ స్వామిని దర్శించుకునే సందర్భంలో స్థానికంగా ఆలయం నిర్మించుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో మేలు చేస్తుందన్నారు. పార్క్ అభివృద్ధి కోసం రూ.70 లక్షలతో పనులు ప్రారంభించామని, ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు ఇదే పార్కులో కాలనీవాసులు సుమారు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న ఈ దేవాలయానికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నల్గొండ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని ..మిగతా 2లో

---

### ప్రజాదర్బార్ దరఖాస్తులకు

# 3 నెలల్లో పరిష్కారం

#### రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

#### సాదాబైనామా దరఖాస్తులు 45 రోజుల్లో పరిష్కారం

#### త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశ

#### ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

2



---



# పకడ్బందీగా సరస్వతి అంత్య పుష్కరాలు

### మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

అక్షిత ప్రతినిధి/భూపాలపల్లి : సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు సంబంధించి బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన, రాష్ట్ర ఐటి , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపై భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివరించారు. పుష్కరాల నిర్వహణలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా చర్యలు, రవాణా, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, సరస్వతి అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ..మిగతా 2లో

---

### ధాన్యం కొనుగోళ్లలో

# ఇబ్బందులుండొద్దు

#### అధికారులు బాధ్యతతో పని చేయాలి

#### మంత్రి పొన్నం ప్రభాకర్



భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి : అన్ని శాఖల అధికారులు బాధ్యతలో పనిచేయాలని బీసీ సంక్షేమం , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ రైతుల ధాన్యం కొనుగోలులో ..మిగతా 2లో

## దేవాలయాలతో ఆధ్యాత్మికతకు చోటు

మొదటి పేజీ తరువాయి...
పేర్కొన్న మంత్రి, మేయర్ పట్టణంలోని ప్రతి వార్డులో తిరుగుతూ పచ్చదనం, చెట్ల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నారని ప్రశంసించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఇలాంటి దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు వేణుగోపాల్ రెడ్డి, కవిత, పద్మావతి కాలనీ అధ్యక్షులు నేతి రఘుపతి, కార్యదర్శి ఆంజనేయులు ,ఉపాధ్యక్షులు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సరస్వతి అంత్య పుష్కరాలు

మొదటి పేజీ తరువాయి...
కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు జరుగనున్న పుష్కరాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున చేపట్టిన ఏర్పాట్లను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సరస్వతి అంత్య పుష్కరాల పోస్టర్, పుష్కరాల టీజర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు.

## వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలి

**కొనుగోలు చేసిన మొక్కజొన్న భద్రతపై ప్రత్యేక దృష్టి**

**రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి**

**పంట కొనుగోళ్లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న యాసంగి వరి కొనుగోలు ప్రక్రియను రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సివిల్ సప్లై అధికారులతో పాటు మిల్లర్లతో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., రైతులు తీసుకువచ్చే వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వెంటనే కొనుగోలు చేసి, ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో కొనుగోలు చేసిన మొక్కజొన్నను సురక్షితంగా నిల్వ చేయడం అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం మిల్లర్లు తమ పరిధిలో ఉన్న గిడ్డంగులు లేదా ఖాళీ స్థలాలను నిల్వకు అనువుగా అందుబాటులో ఉంచాలని సూచించారు. నిల్వ సమయంలో తేమ, వర్షం వంటి కారణాల వల్ల ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన కవర్లు, తార్పాలిన్‌లు మరియు భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేసిన పంటను వెంటనే తరలింపు చేసి, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# ప్రజాదర్బార్ దరఖాస్తులకు 3 నెలల్లో పరిష్కారం

**రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**సాదాబైనామా దరఖాస్తులు 45 రోజుల్లో పరిష్కారం**

**త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశ**

**ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ప్రజా దర్బార్ లో వచ్చిన అన్ని దరఖాస్తులను మూడు నెల కాలం లోపు పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలనే లక్ష్యంతో పరిపాలన కొనసాగుతోందన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజుల పాటు విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పాలేరు నియోజక వర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీలను క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు వ్యక్తిగతంగా ఉన్న సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందన్నారు.

ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గరిష్ఠంగా మూడు నెలలోగా తప్పనిసరిగా పరిష్కరించేందుకు కట్టుదిట్టమైన ప్రణాళికతో పనిచేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తును తప్పకుండా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

గతంలో పదేళ్లపాటు పాలన చేసిన వారు ప్రజల కష్టాలను పట్టించుకోలేదని విమర్శిస్తూ ధనిక రాష్ట్రంగా ఉన్నప్పటికీ పేదలకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన చేయలేదన్నారు. కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఆరెంపుల గ్రామానికి 109 ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు.

రూరల్ మండలం పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధికి గత రెండున్నర సంవత్సరాల్లో 386 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.గతంలో వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టిన పరిస్థితులను గుర్తు చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం రైతులకు పూర్తి మద్దతుగా నిలుస్తోందన్నారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నా మని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పది సంవత్సరాలు పట్టిందని ప్రస్తుత ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే మొత్తం 20,656 కోట్లతో సుమారు 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేయడం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రతి ప్రజాదర్బార్‌లో అధికంగా ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. గతంలో ధరణి పేరుతో ఏర్పడిన సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించామని పేర్కొన్నారు.న్యాయమైన సాదా బైనామా దరఖాస్తులను రాబోయే 45 రోజుల్లో పరిష్కరించనున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కొత్త ఆసరా పెన్షన్ల మంజూరు రేషన్ కార్డుల జారీ వంటి అంశాలను సానుకూలంగా పరిశీలించి అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశను ప్రారంభించి మరింతమంది అర్హులైన పేదలకు గృహ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆరెంపుల నాల్గవ క్లస్టర్‌గా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు తమ దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్., విద్యుత్ శాఖ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు అడిషనల్ ఎస్పీ జిల్లా అధికారులు ఆర్డీఓ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులుండొద్దు

మొదటి పేజీ తరువాయి...
ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ప్రస్తుత వేసవిలో త్రాగునీటి సమస్య గ్రామాల్లో ఉండకూడదన్నారు. త్రాగునీరు అందడం లేదంటూ ఫిర్యాదులు వస్తే అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయించి, బిల్లులు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలానికి మొక్కలు నాటే ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. గీత కార్మిక సంఘాలు తాటి , ఈత చెట్లను పెంచేలా అవగాహన కల్పించాలన్నారు. రోడ్ల పక్కన ఎక్కువ సంఖ్యలో మొక్కలు నాటించాలన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల వచ్చే లాభాలను తెలియ చెప్పాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కోసం మూడు కోట్ల రూపాయలు మంజూరు



చేసేందుకు హామీ ఇచ్చారు. చెరువుల మరమ్మతులు వర్షాలు పడేలోగా పూర్తిచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని సర్పంచులకు సూచించారు. సమీక్ష సమావేశానికి ముందు కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్య సమావేశం లో అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో జరిగేందుకు గ్రామానికి ఐదుగురు చొప్పున కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి, జడ్పీ సీఈవో శేషాద్రి, ఆర్డీవో రమేష్ రాథోడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కేతిరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భద్రకాళి (భద్రేశ్వరుల)

# బ్రహ్మోత్సవాలు

### అలరించిన హాస్యనటుడు రాదండి సదానందంలి లిఅన్ని రంగాల్లో ఐక్యత చాటాలన్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య




**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు భద్రకాళి ఆలయంలో భద్రేశ్వరుల బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం రజక కులస్తులచే భద్రకాళి అమ్మవారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బండారు శేషగిరిరావు (భద్రకాళి శేషు) బృందం చే దేవాలయ పాలకమండలి డైరెక్టర్లు ఓరుగంటి ఆంజనేయులు, పాలడుగుల ఆంజనేయులు, సభ్యులు,రజక మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి రజక కుల జంటలు కుటుంబాలతో సహా హాజరై భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి తీర్థనైవేద్యాలు, వివిధ రకాల పూలు పండ్లు వేదమంత్రాలు సన్నాయి వాయిద్యాలతో ఆలయ ప్రాంగణమంతా శోభాయమానంగా అలంకరించి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, బసవరాజు శిరీష, శ్రీమన్, వేల్పుగొండ, సువర్ణ, సురేష్, చీకటి శారద, ఆనంద్, మాజీ కార్పొరేటర్ రావుల వనజా సుదర్శన్. హాజరు కాగా రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ స్థాయిల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వివిధ రంగాల రజక కులస్తులు పాల్గొని బ్రహ్మోత్సవాల్లో తమ భక్తిని చాటుకున్నారు.





ఈ సందర్భంగా విశ్రాంత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బసవరాజు కుమారస్వామి మాట్లాడుతూ రజకులంతా ఐక్యతతో ముందుకు సాగి హక్కుల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా విద్య వృత్తి వ్యాపార ఆర్థిక సామాజిక చైతన్యానికి కలిసికట్టుగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని రజకులలో ఐక్యత తీసుకురావడం కోసం ఇటువంటి సత్సంగాలు ఎంతగానో ఉపయోగపడతాయని చక్కటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తున్నామని భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి రజకుల ఐక్యత చాటుతామని అన్నారు.


ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా హాస్యనటుడు యూట్యూబ్ స్టార్ రాదండి సదానందం తన హాస్యంతో కుల బాంధవులను ఎంతగానో అలరించారు, కన్నతల్లి ఫౌండేషన్ నిర్వాహకుడు కొండమీది రాజబాబు, సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పాలడుగుల నిర్మల సురేందర్, చిట్యాల ఐలమ్మ మనవరాలు శ్వేత, ఎస్సీ సాధన కోసం పాదయాత్ర చేసిన కొత్తకొండ శ్రీలక్ష్మి, పాలడుగుల శివ, రజక మిత్రమండలి సభ్యులు ఓం ప్రకాష్, తదితరులతో పాటు సామాజిక సేవకులు చల్లా గురువుల చలపతి, వీరస్వామి, లక్ష్మణ్, మార్షల్ శ్రీను, బస్వరాజు రాజకుమార్, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన రజక కులస్తులను ఘనంగా సన్మానించుకున్నారు.

## జిల్లా మారినా బోర్డు మాత్రం పాతదే...

### బైంసా సబ్ ఎలక్ట్రికల్ కార్యాలయంలో నిర్లక్ష్యం బహిర్గతం

### నిర్మల్ జిల్లాగా మారినప్పటికీ 'ఆదిలాబాద్' పేరుతోనే కొనసాగుతున్న కార్యాలయ బోర్డు

### అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం




**నిర్మల్ అక్షిత బ్యూరో:--** బైంసా పట్టణంలోని సబ్ ఎలక్ట్రికల్ రెవెన్యూ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం బహిర్గతమైంది. రాష్ట్ర పునర్విభజనలో భాగంగా పాత ఆదిలాబాద్ జిల్లా నుంచి నిర్మల్ జిల్లా ఏర్పడిన విషయం తెలిసి ందే. అయితే, నిర్మల్ జిల్లాకు చెందిన బైంసా పట్టణంలోని ఈ కార్యాలయ ంలో ఇప్పటికీ పాత జిల్లా పేరు 'ఆదిలాబాద్'తోనే బోర్డు కొనసాగుతుండటం ఆశ్చ ర్యానికి గురిచేస్తోంది. కార్యాలయం ముందు ఉన్న బోర్డు పై "సహాయక అకౌంట్స్ అధికారి, సబ్ ఎలక్ట్రికల్ రెవెన్యూ కార్యాలయం, బైంసా జిల్లా ఆదిలాబాద్" అని స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో పరిపాలనా మార్పులు జరిగి సంవత్సరాలు గడిచినా, ఇలాంటి చిన్న విషయాలను సవరించడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పలుమార్లు దీనిపై దృష్టి సారించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ విభజన తర్వాత అధికారిక రికార్డులు, బోర్డులు, సైన్‌బోర్డులు అన్నీ నవీకరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఈ కార్యాలయంలో మాత్రం పాత పేర్లు అలాగే కొనసాగుతున్నాయి.ఇది కేవలం ఒక బోర్డు సమస్య కాకుండా, ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న అలసత్వానికి నిదర్శనమని ప్రజలు భావిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, బోర్డును లిలి"నిర్మల్ జిల్లా, బైంసా"లిలిగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఇలాంటి నిర్లక్ష్యాన్ని సరిదిద్దుతారా లేదా అనేది చూడాలి.

## కులమేదైనా హిందువులంతా ఐక్యంగా ఉండాలి

### సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి.




**కరీంనగర్ అక్షిత బ్యూరో** కులమేదైనా హిందువులందరూ ఒకటిగా, ఐక్యంగా ఉండాలని ఆరోగ్య భారతి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక క్షేత్ర సంఘటనా కార్యదర్శి అమ్మినేని కుమారస్వామి పిలుపునిచ్చారు. కరీంనగర్లోని గణేష్ నగర్ బైపాస్ రోడ్ లో గణేష్ నగర్ బస్తి హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో వేల, లక్షల సంవత్సరాల చరిత్ర కలిగిన సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలన్న హిందువులందరూ కులాలకు అతీతంగా ఐక్యం ఉండాల న్నారు. వేద పండితులు, బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. పిల్లలకు విద్యతో పాటు పురాణాలు, రామాయణం, మహాభారతం, భగవతగీతా గ్రంథాలను, నైతిక విలువలను బోదించాలని చెప్పారు. మహిళా వక్త కామారపు మంజుల కుటుంబంలో మహిళలు, బాలికలు మన సాంప్రదా యాలను పాటించాలని కోరారు. లవ్ జిహాద్ బారిన పడకుండా యువతులను రక్షించుకోవాలని, అన్య మతస్తుల నుండి తలెత్తే ప్రమాదాల నుండి హిందువులను రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. ఈ సమ్మేళనంలో గణేశనగర్, హనుమాన్ నగర్, తిరుమల నగర్, బాలాజీ నగర్, దోబి వాడ, ఎన్జీవో స్ కాలనీ నుండీ దాదాపుగా మూడు వేల మంది ప్రజలు పాల్గొన్నారు. గణేష్ నగర్ బస్తి హిందూ సమ్మేళనం అధ్యక్షులు పొన్నం మల్లయ్య గౌడ్, కార్యదర్శి హన్మాండ్ల రాజిరెడ్డి, కార్పొరేటర్ లు కొలిపాక రమ్యశ్రీ, నలువాలా పుష్పలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు 28 మందిని సన్మానించారు.

## మహిళా సమైక్య భవనం పనులు చురుకుగా గ్రామ సర్పంచ్ సుమతమ్మ మహిపాల్ రెడ్డి



**అచ్చంపేట అక్షిత ప్రతినిధి** ఇటీవల మహిళా సంఘాల అభివృద్ధి చెందడానికి వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉండే విధంగా ప్రభుత్వం 10 లక్షల నిధులతో మహిళ సమైక్య భవనం నిర్మాణం మంజూరు చేసింది అందులో భాగంగా లింగాల మండలం వల్లభాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న మహిళా సంగం భవనం నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇట్టి పనులను గ్రామ సర్పంచ్ సుమతమ్మ మహిపాల్ రెడ్డి. పరిశీలించారు. త్వరగా పూర్తిచేసి మహిళా గ్రామ సంఘం వారికి అప్ప చెప్పేందుకు పనులు చురుకుగా కొనసాగిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ స్వామి. ప్రస్తుత ఉపసర్పంచ్ కోడెల బాలస్వామి. సుధాకర్ గౌడ్ లింగస్వామి కేశవులు వీరారావు భగవంతు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం నర్సరీకి పర్యవేక్షణ కరువు

### ఎండిపోతున్న మొక్కలు -పట్టించుకోని అధికారులు



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** తెలకపల్లి మండల పరిధిలోని బొప్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హరితహారం నర్సరీ కి పర్యవేక్షణ లేక మొక్కలు ఎండిపోతున్నాయి. కొన్ని మొక్కలు మొలవక పోవడంతో అందులో గడ్డి మొక్కలు పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షల రూపాయలు నర్సరీలకు ఏర్పాటు చేస్తుంది. కానీ నర్సరీ నిర్వహణ చేసే వారిని నియమించకపోవడంతో అట్టి నర్సరీ వైపు చూసే నాథుడే కరవయ్యారు. ఇదేమిటి బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరి గోడలో రక్షణగా ఉండేందుకు నర్సరీ ఏర్పాటు చేశారు. కానీ నిర్వహణ లేక అట్టి మొక్కలు ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా ఉపాధి హామీ అధికారులు దృష్టి సారించి మొక్కలు పెరిగే విధంగా నీటిని పట్టి ములువని దగ్గర విత్తనాలు నాటి మొక్కలు పెరిగే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఎస్ ఎస్ సి ఫలితాలలో క్రిష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం..



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థులు 34 మంది పరీక్షలకు హాజరుకాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. అప్పం సహస్ర 567/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, రింషా సదాఫ్ 565/600 మార్కులతో ద్వితీయ స్థానంలో, ఎస్. ప్రణతి 560/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు హాజరై 35 మందిలో 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి.యాదగిరి, డైరెక్టర్ జె.మణి, ఉపాధ్యాయులు రషీద్,మురళి, శ్రీనివాస్, మల్లేష్, అలీమ్, సత్తయ్య ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# రాంపూర్ గ్రామం విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తర్ణత

## విద్యార్థులకు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు

అచ్చంపేట అక్షిత ప్రతినిధి లింగాల మండలం రాంపురం గ్రామంలో పదవ తరగతి ఫలితాలలో నలుగురు విద్యార్థులకు గాను నలుగురు ఉత్తీర్ణత అయ్యారు. మై ల గాని భాస్కర్ 428 మార్కులు సాధించి గ్రామం ఫస్ట్ గా నిలిచారు. అదేవిధంగా దొందెల యుగంధర్. మైలగాని చరణ్ , కోదెల శివ, నలుగురు విద్యార్థులు గౌరి రెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివి ఉత్తీర్ణత సాధించారు. వారికి గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ సాదిక్ ఆవేదన

## డీజిల్ కొరతతో కుదేలైన రవాణా రంగం

## బిషాద్‌నగర్‌లో సరఫరా లోపాలు, అక్రమాలపై లారీ సంఘం ఆందోళనబి



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా రవాణా రంగం తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొం టోందని తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్య క్షులు సయ్యద్ సాదిక్ తెలిపారు. రోజువారీ కార్యకలాపాలు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు మందగించి, రం గంపై ఆధారపడిన వేలాది కుటుంబాల జీవనోపాధి దెబ్బతి ంటోందని ఆయన పేర్కొన్నారు.గత కొన్ని రోజులుగా డీజిల్ అందుబాటు కష్టతరమైందని, బంకుల్లో సరఫరా సరిగా లేకపోవడంతో లారీలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఇప్పటికే ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్న డ్రైవర్లు, క్లీనర్లు, యజమానులు ఇప్పుడు ఆదాయం లేక మరింత ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని చెప్పారు.డీజిల్ పంపి ణీలో అసమానతలు ఉన్నాయని కూడా ఆయన ఆరోపించారు. కొన్ని పెట్రోల్ బంకుల్లో నిర్దిష్ట కంపెనీల వాహనాలకు ప్రాధాన్యత ఇచ్చి, సాధారణ వినియోగదారులకు సరఫరా తగ్గిస్తున్నారని అన్నారు. రాత్రివేళల్లో పరిమిత వర్గాలకు మాత్రమే డీజిల్ అందజేస్తున్నట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు.ఈ పరిస్థితిని వెంటనే పరిశీలించి పారదర్శకంగా సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సాదిక్ కోరారు. రవాణా రంగం సాధారణ స్థితికి రావాలంటే ఇంధన సరఫరా స్థిరంగా ఉండాలని, లేకపోతే సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశముందని హెచ్చరించారు.

# రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం తొలగించండి

## ప్రమాదం జరగక ముందే విద్యుత్ అధికారులు స్పందించాలి



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి ప్రతినిత్యం అధికారులు ప్రయాణికులు రద్దీగా ఉండే ప్రాంతం కొల్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి కలెక్టర్ కార్యాల యం కు వెళ్లే రహదారిలో విద్యుత్ స్తంభం రహదారి మధ్యలో ఉండడంతో రాత్రి వేళలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. విద్యుత్ అధికారులు ఇట్టి స్తంభాన్ని తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రమాదం జరగక ముందు జాగ్రత్త తీసుకోవాల్సిన విద్యుత్ అధికారులు వెంటనే స్తంభం తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలక పాత్ర పోషించాలి

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,




నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి గ్రామాల సమగ్రాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని 460 గ్రామపంచాయతీల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ చిన్న ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులు తో విస్తృతంగా చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ...., పల్లెల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగు పరచడం లక్ష్యంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ, గ్రామ సర్పంచులు మరియు స్థానిక ప్రజాప్రతి నిధులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతులు, హరితహారం, నిధుల వినియోగం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ,ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం మాత్రమే పనులు చేపట్టాలని, నిధుల వినియోగంలో పారద ర్శకత పాటించాలని స్పష్టం చేశారు.తాను త్వరలోనే క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తానని, పంచాయతీ కార్యదర్శుల పనితీరును నేరుగా అంచనా వేస్తానని, ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.

# డీజిల్, పెట్రోల్, సిఎన్జి గ్యాస్ కొరత లేకుండా చూడాలి

## ఆటో డ్రైవర్లు నిరసన



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ నగరంలోని పోచమ్మ జంక్షన్ లో తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్, సిఐటియు వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటికాయల రత్నం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో సుమారు 25 వేల మంది ఆటో కార్మికులు ఇబ్బందుల పాలు అవుతున్నారు గత వారం రోజులు నుండి డీజిల్ పెట్రోల్ , సీఎన్జీ గ్యాస్ కొలత వల్ల కార్మికులు చాలా ఇబ్బందుల పాలు అవుతున్నారనీ పరిస్థితి దిగజారి పోతుందనీ ఆటో డ్రైవర్ కుటుంబాలు ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో రాష్ట్రమంతా ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారనీ వారి ఉపాధికి భంగం కలిగి రోడ్డున పడ్డ పరిస్థితి స్పష్టంగా కనబడుతోంది ఈ తరుణంలో ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం వల్ల "మూలిగే నక్కపై తాటి పండు" పడ్డ చందాగా ఈరోజు పరిస్థితులుబ మారిపోయాయఅఅ దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదు ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న కాలంలో మరింత ధరలు పెరిగిపోయి ప్రజల ఆటో డ్రైవర్ కుటుంబాలు రోడ్డు మీద పడే పరిస్థితి స్పష్టంగా కనబడుతుందనీ ఇప్పటికైన ప్రభుత్వాలు మేల్కొని వెంటనే కొరత నుండి ఉపశమనం కలిగించాలి అదేవిధంగా పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు అరికట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోచం మైదాన్ ఆటో అడ్డ అధ్యక్షులు మంద ప్రభాకర్,ఆటో డ్రైవర్లు సదానందం సామెల్ ఇక్బాల్, ప్రశాంత్, భద్రయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ముగ్గురికి జైలు

## కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకన్న

కాజీపేట్, అక్షిత న్యూస్ : వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు, రాయల ప్రభాకర్ రావు అడిషనల్ డీసీపీ సూచనల మేరకు,వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పది మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో ఎర్ర సుధాకర్ , చెన్న సాగర్ , బైకని మల్లేష్ అనే ముగ్గురు వ్యక్తులు మోతాదుకు మించి మద్యం సేవించరని తెలిపారు.వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో , రెండు రోజుల జైలు శిక్ష విధించరు. వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించరాని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

# నూరు శాతం ఫలితాలు సాధించిన గురుకుల విద్యార్థులు



నడిగూడెం, అక్షిత న్యూస్: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. 78 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అంత ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కె. శ్రావణి 546 మార్కులు సాధించి మండల స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు.బి. సంజన, వి. యశ్విత 541 మార్కులు సాధించి మండల స్థాయిలో తృతీయ ర్యాంకు సాధించారు. నూరు శాతం ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ వాణి ఉపాధ్యాయులను అభినందించారు. మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన ముగ్గురు బాలికలను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నియోజకవర్గాన్ని సమగ్రంగా

# అభివృద్ధి చేయడమే లక్ష్యం

**మాటలు కాదు-చేతల్లోనే అభివృద్ధి**

**రూ.1.60 కోట్ల పనులకు శ్రీకారం..**

**సమస్యాత్మక ప్రాంతాలపై ఫోకస్ దశల వారీగా పరిష్కారాలు..**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**







**కాజీపేట్, అక్షిత న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారాలు అందిస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు .బుధవారం 31వ మరియు 51వ డివిజన్‌లలో రూ.1.60 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, కల్వర్ట్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ముందు పాదయాత్రలో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దశల వారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో స్థానికుల నుండి వచ్చిన వినతులను ఆధారంగా చేసుకుని అభివృద్ధి పనులను అమలు చేస్తున్నామని చెప్పారు.ప్రారంభించిన ప్రతి పనిని నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, పనుల నాణ్యతపై రాజీ ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ : మహిళలు, చిన్నపిల్లల భద్రతపై షీ టీమ్ అవగాహన కార్యక్రమం

**కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి వాహిదుద్దీన్**



**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి** ప్రజా పాలన -- ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి నీతిక పంత్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని పాలిటెక్నిక్ ఫ్రీ కోచింగ్ సెంటర్‌లో డిఎస్పీ వాహిదుద్దీన్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ షీ టీమ్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు మరియు చిన్నపిల్లల భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించబడింది. కొత్త చట్టాలు అయిన బి.ఎన్.ఎస్ (దీచీా) గురించి విద్యార్థులకు వివరించి, మహిళల భద్రత, చిన్నపిల్లల రక్షణ, లింగ సమానత్వం, సైబర్ నేరాలు, బాల్య వివాహాల నివారణ వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా వివరించారు.

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీస్ సహాయం పొందేందుకు డయల్ 100, 112 సేవలతో పాటు 1930 (సైబర్ మోసాల హెల్ప్‌లైన్), 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ కె. ప్రేమ్ కుమార్, ఎస్ఐ కె. రాజు, ఎం.ఈ.ఓ ప్రభాకర్, షీ టీమ్ ఇన్చార్జి డి. సునీత, సిబ్బంది రమాదేవి, శ్రీనివాస్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ నిర్మాణ పనులపై సమీక్ష



**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,**




**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు మరియు 167 కే జాతీయ రహదారి భూసేకరణ పనులను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ భూ సేకరణ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రాజెక్టుల భూసేకరణ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, రెవిన్యూ నీటిపారుదల జాతీయ రహదారి శాఖల భూసేకరణ నిర్మాణా పనులతీరును సమగ్రంగా సమీక్షించారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తి పోతల పథకం, డిండి బాలెన్సింగ్ రిజర్వాయర్, అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టకు సంబంధించిన నిర్మాణ పనులు, భూసేకరణ, పరిహారం చెల్లింపులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.ప్రాజెక్టుల పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని, ముఖ్యంగా భూసేకరణ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సముచిత పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.నాగర్ కర్నూల్ జిల్లా గుండా ప్రయాణించే 167 కే జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన భూసేకరణ పనులు కూడా ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించి, అభివృద్ధి పనులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

అధికారులు తమ తమ విభాగాల పురోగతిపై నివేదికలు సమర్పించగా, పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ పడకుండా ప్రజలకు ప్రయోజనం చేకూరేలా పనిచేయాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రజల సమస్యలకు వెంటనే స్పందిస్తూ పారదర్శక పాలనను అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు, రెవెన్యూ, ఇరిగేషన్, భూసేకరణ అధికారులు, రహదారి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్**





**మంచిర్యాల అక్షిత బ్యూరో :** సైబర్ మోసాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి ఎస్.ఐ. మధుసూదన్, కళాశాల ప్రిన్సిపల్ కె. సుజాత, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల రకాలు, రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆన్లైన్ లో సురక్షితంగా ఉండే విధానాలను తెలుసుకొని ఉండాలని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి అత్యవసర సహాయం కోసం సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నం.1930, పిల్లల సమస్యల కోసం చైల్డ్ హెల్ప్ లైన్ నం.1098 లో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింక్ లతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన పోలీసు కమీషనర్ గౌష్ ఆలం.





**కరీంనగర్ అక్షిత బ్యూరో** పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి వసతి సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన అమరవీరుల స్మారక బ్యారక్ సిబ్బంది విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి గౌరవార్థం ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. నిరంతరం ప్రజల రక్షణ కోసం శ్రమించే పోలీస్ సిబ్బందికి మెరుగైన వసతి, మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల వారు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యం మరియు సౌకర్యాల విషయంలో రాజీ పడకుండా, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పని వాతావరణాన్ని ఆధునీకరిస్తామని సీపీ హామీ ఇచ్చారు. తగిన వసతి సౌకర్యాలు ఉన్నప్పుడే అధికారులు అత్యవసర సమయాల్లో, ప్రజలకు సేవ చేయడంలో మరింత సమర్థవంతంగా పనిచేయగలరని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ వి.మాధవి, స్థానిక ఇన్స్పెక్టర్లు కరుణాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, ఎస్సైలు ఆవుల తిరుపతి, స్వాతి, క్రాంతి లతో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి






**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమత అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా మహిళ శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్ సెక్టార్ లో పిల్లలపై ప్రభావం చూపే ఆన్లైన్ లైంగిక వేధింపులు బెదిరింపులు అసురక్షిత షేరింగులు సైబర్ మోసాల నివారణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మమత మాట్లాడుతూ పిల్లలు ఫోన్ వాడకానికిఎక్కువగా ఇష్ట పడుతూ కాలక్రమేణా ఫోన్ లేకపోతే జీవితమే లేదన్నట్లుగా తయారవుతున్నారన్నారు. ఇంస్టాగ్రామ్, స్నాప్ చార్ట్ షేర్, చాట్ యాప్స్, ఆన్లైన్ గేమ్స్ పేర్లతో సైబర్ మోసాలకు గురవుతున్నారన్నారు. సైబర్ మోసాలకు గురైన పిల్లలు ఎంతోమంది పిల్లలు ప్రాణాలను కోల్పోయారు, ఎంతో మంది పిల్లలు బాల నేరస్థులు అవుతున్నారన్నారు ఇవన్నీ జరగకుండా అరికట్టాలంటే ప్రతి తల్లి తండ్రి పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తూ వారిపై నిఘా పెడుతూ గమనించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఎంతగానో ఉందన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నజీమ మహమ్మద్, పోషణ అభియాన్ బ్లాక్ ఆర్డినేటర్ టీ.కవిత గాంధీ నగర్ సెక్టార్ అంగన్వాడీ టీచర్స్, కిశోర బాలికలు తల్లిదండ్రులు పెద్దలు పాల్గొన్నారు

## నిరుపయోగంగా నీటి తొట్లు పట్టించుకోని అధికారులు

### నీటి తొట్టిలో నీటిని పట్టరా ....?




**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామంలో మూగజీవులకు ఏర్పాటుచేసిన నీటి తొట్టి వృధాగా మారింది వేసవి కాలం ప్రారంభమైనప్పటికీ కూడా గ్రామపంచాయతీ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఇట్టి నీటి తొట్టి పై దృష్టి సారించి మూగ జీవులకు దాహం తీర్చేందుకు నీటిని తొట్టిలో కి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. మంతటి నుండి నాగర్ కర్నూల్ కు వెళ్లే రహదారి ప్రక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడకు దగ్గరిలో ఉన్నది. ప్రతిరోజు చూస్తున్నారు తప్ప ఇందులో నీటి కరెక్షన్ ఇవ్వడం లేదంటూ గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా మూగజీవులను రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అందుకు వృధాగా ఉన్న నీటి తొట్టిలోకి వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేసి నీటిని ఎప్పుడు ఉండే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## హ్యాట్రిక్ సాధించిన భూపాలపల్లి సింగరేణి హైస్కూలు




**అక్షిత ప్రతినిధి/భూపాలపల్లి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న సింగరేణి ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాలలో వరుసగా మూడవసారి 100% ఫలితాలతో హాట్రిగ్ సాధించింది బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో భూపాలపల్లి సింగరేణి ఉన్నత పాఠశాల (20-23, 24-25 ,25-26 )మూడు సంవత్సరాలు వరుసగా 100% ఫలితాలు సాధించినందుకు సింగరేణి యాజమాన్యం హర్షాతిరేకలు తెలియజేశారు...ప్రథమ స్థానంలో కే మధుప్రియ , ద్వితీయ స్థానంలో వి శ్రీ లక్ష్మి శివాని ,తృతీయ స్థానంలో బి అక్షిత నిలిచారు.. 100% ఫలితాలు సాధించినందుకు పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని సింగరేణి జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి , కరస్పాండెంట్ కె మారుతి , పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ , ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఝాన్సీ రాణి అభినందించారు.

## ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లతో పాటు సస్పెండ్



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు హెడ్ కానిస్టేబుల్, ఒక కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు పోలీస్ శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ, డబ్బు ఇవ్వని వారి ఇంటి పై దాడికి పాల్పడినందుకు గాను ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యం. తిరుపతి సస్పెండ్ కాగా, హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో మద్యం సేవించి నైట్ ఇంచార్జి విధులు నిర్వహించినందుకు హెడ్ కానిస్టేబుల్ టి. రాములు సస్పెండ్ అయ్యారు. అలాగే స్టేషన్ అధికారి ఇచ్చిన ఆదేశాలను అతిక్రమిస్తున్నందుకు గాను చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు చెందిన ఓ రమేష్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు

## పసునూరు మోడల్ స్కూల్ 10వ తరగతిలో

# 99 శాతం ఫలితాల విజయం







**గ్రామీణ విద్యార్థులకు కూడా ఉన్నత లక్ష్యాలు చేరగలరని నిరూపించాం**

**క్రమశిక్షణ పట్టుదల ఉంటే విజయాలు సాధ్యం**

**ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ పెట్టడం మా విజయ రహస్యం**

**ప్రత్యేక శిక్షణ తరగతులు మంచి ఫలితాలు తీసుకొచ్చాయి**

**ఉపాధ్యాయుల నిబద్ధత తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం**

**రివిజన్ క్లాసులు మోడల్ పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచాయి**

**మా స్కూల్ విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరుస్తాం**

**ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాం**

**పసునూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు**

**నాగారం అక్షిత న్యూస్ :-** మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి విద్యారంగంలో మరో మైలురాయిని అధిరోహించింది. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. పాఠశాల నుండి మొత్తం 67 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 66 మంది ఉత్తీర్ణత సాధించడం ద్వారా పాఠశాల విద్యా ప్రమాణాలు ఎంత ఉన్నతంగా ఉన్నాయో మరోసారి రుజువైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణ, కష్టపడి చదవాలనే తపన ఉంటే ఎంతటి విజయాలైనా సాధించగలరని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని తెలిపారు. పాఠశాలలో నాణ్యమైన బోధన, నిరంతర పరీక్షలు, ప్రత్యేక శిక్షణ తరగతులు, ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ వంటి చర్యలు ఈ విజయానికి ప్రధాన కారణాలని అన్నారు. ఈ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో ఆడెపు గగన శ్రీ 549 మార్కులతో పాఠశాలలో అగ్రస్థానాన్ని సాధించగా, తాడూరి సిరియా 533, కన్నెబోయిన అఖిల్ 532, నల్లగంటి భవ్య 526, మల్లె పాక సాగర్ 522, మార్కులతో తదుపరి స్థానాల్లో నిలిచారు. అలాగే కాలంచర్ల పల్లవి, బండగొర్ల హర్షిత ఇద్దరూ 512 మార్కులు, సబావత్ తపస్విని 511 మార్కులతో విశిష్ట ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ ఫలితాలు విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం కలిసి సాధించిన విజయంగా చెప్పవచ్చని కొనియాడారు. విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి వారికి తగిన మార్గదర్శకత్వం అందించడం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయి అని తెలిపారు. ముఖ్యంగా పరీక్షల ముందు నిర్వహించిన ప్రత్యేక రివిజన్ తరగతులు, మోడల్ పరీక్షలు, సమయపాలనపై కఠిన నియంత్రణ వంటి చర్యలు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులలో బాలరాజు, లింగరాజు, విజయలక్ష్మి, సోమసుందర్, రవి, కృష్ణ, రాధా, సాధన, సుమారాణి, హసీనా, అశోక్, నాగరాజు, వీరన్న, పిడి మహేష్, కలింగయ్య, నరేష్, శ్రావణ్, లింగయ్య, వెంకటరమణ, వెంకన్న, తిరుమల, సాయిరాం వీరందరి సమిష్టిగా కృషి చేసి విద్యార్థులను విజయపథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.

## కొత్తూరు ఆలయంలో ధ్వజస్తంభం వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

### మండలంలో పలు శుభ కార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయపూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, వేదమంత్రాల నడుమ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన నిర్వహించారు.

ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భక్తులందరూ ఐక్యంగా ఆలయ సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం సత్తుపల్లి మండలం గౌరిగూడెం గ్రామానికి చెందిన మణికంఠ -- హేమ దంపతుల కుమారుడి అన్నప్రాశన వేడుకకు హాజరై చిన్నారి యోగి హన్విత్‌ను ఆశీర్వదించారు.కుటుంబసభ్యులతో ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగంపై
# ఉక్కుపాదం మోపాలి

## జిల్లా కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి** జిల్లాలో గంజాయి సాగు చేసిన, వినియోగించిన, రవాణ ,చేసే వారిని గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరం లో జిల్లా నార్కోటిక్ కంట్రోల్ భ్యూరో సమావేశానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మోర్మాట్ అదనపు ఎస్పి అడ్మిన్ చిత్ర రంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు, గంజాయి వినియోగం, అక్రమ రవాణ చేసే వారి పై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి ,ఇతర మత్తు పదార్థాలు సేవించడం వల్ల ఆరోగ్యాలు పాడై కుటుంబాన్ని ఆర్ధికంగా తీవ్ర నష్టాన్ని మిగిలి స్తున్నారని, మత్తులో వుండి ఎన్నో నేరాలకు కారనమౌతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. గంజాయి సాగు చేసే వారిని గుర్తించి వారికి ప్రభుత్వమూ నుండి అందే సంక్షేమ పథకాలను రద్దు చేయాల న్నారు. ప్రతి ఒక్కరికి గంజాయి సేవించడం వల్ల కలిగే నష్టాల పై అవగాహన పర్చలన్నారు. పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులకు గంజాయి, సేవించడం వల్ల ఉజ్వల భవిష్యత్తు దెబ్బతింటుందని వాటి వల్ల జరిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల, కళాశాలల సమీపంలో వుండే పాన్ టేలాలు,కిరణా దుకాణాల పై నిఘా పెట్టాలని అన్నారు. కల్లు కశీపొండ్ లలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఆటో డ్రైవర్లు, బస్ డ్రైవర్లు, రోజు వారి కూలీలకు, గంజాయి సేవించడం వల్ల జరిగే నష్టాల పై అవగాహన పర్చాలన్నారు. వాహనాలు, ఆటోలను ప్రతి రోజు తనిఖీలుచేపట్టాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో డ్రగ్ వినియోగం వల్ల జరిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామములో కళాజాత బృందాలతో గంజాయి సాగు, చేసిన, సేవించిన, రవాణ చేసె వారి పై కఠిన చర్యలు ఉంటాయని ఆ దిశగా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మత్తు రహిత జిల్లాగా, ఆరోగ్య కరమైన జిల్లాగా,తీర్చి దిద్దేవిదంగా అధికారులు సమన్వయం తో కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మత్తు పదార్దాలు సవించడం వల్ల జరిగే నష్టాల పై ప్రతి ఒక్కరికి తెలియ పర్చాలన్నారు. వైద్య బృందాలు , సిబ్బంది ప్రతి పాఠశాలలు , కళాశాలలను సందర్శించి విద్యార్థుల మానసిక స్థితిని, ఆరోగ్య లక్షణాలను గుర్తించాలన్నారు. సరిహద్దు రాష్టాల నుండి మత్తు పదార్దాలు అక్రమ రవాణ జరుగకుండా వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. మెడికల్ షాపులలో లబించే అధిక మోతాదు మందుల విక్రయాల పై తనిఖీలు నిర్వహించా లన్నారు.ఈ సమావేశం లో సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే అధార్ కార్డు తప్పని సరి అని ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం సమీకృత కలెక ్టరేట్ భవన సముదాయం లోని సమావేశ మందిం ంలో జిల్లా స్థాయి అధార్ మానిటరింగ్ కమిటి సమావేశానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మాట్, అడిషనల్ ఎస్పి అడ్మిన్ చిత్త రంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్ల, యు.ఐ.డి.ఎ. ఐ.స్టేట్ అసిస్టెంట్ మేనేజర్ నరేష్ తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండాలన్నారు. శీ నుండి 5 సవత్సరాల లోపు పిల్లలకు అధార్ కార్డు తప్పని సరి అన్నారు. 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు వయ స్సు 13781 మంది విద్యార్థులు అధార్ అప్ డేట్ చేసుకోలేదని 15 సంవత్సరాలు దాటినా వారు 5130 మంది విద్యార్థులు ఇంకా అధార్ అప్ డేట్ చేసుకోలేదని ప్రతి ఒక్కరు అప్ డేట్ చేసుకోవా లన్నారు. నీట్, ఎం సెట్, పోటి పరిక్షలకు బయో మెట్రిక్ హాజరు విధానం ఉంటుందని అధార్ అప్ డేట్ కాక పొతే బయోమెట్రిక్ హాజరు సమస్య ఉంటుందని తెలి పారు. పుట్టిన తేది రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో అధార్ ను అనుసధానం చేసుకోవాలన్నారు. పి వి టి జి గ్రామాలలో ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండేలా ప్రత్యేక అధార్ నమోదు శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అధార్ కార్డు లో 100 సంవత్సరాలు దాటిన వారి వివరాలు స్థానిక తహసిల్దార్ కార్యాలయాలలో సంప్రదించాలన్నారు. జిల్లాలో 87 అధార్ నమోదు కేంద్రాలు పని చేస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవా లన్నారు.ఈ సమావేశంలో ఈ డిస్ట్రిక్ మేనేజర్ గౌతం రాజ్, సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగాల మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం 98.9%

## లింగాల మండల విద్యాధికారి బషీర్ అహ్మద్



**అచ్చంపేట అక్షిత ప్రతినిధి** నాగర్ కర్నూలు జిల్లాలోని లింగాల మండల కేంద్రంలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం 98.9% సాధించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 91 మంది విద్యార్థులు ఉండగా 90 మంది ఉత్తీర్ణులయ్యారు. స్కూల్ ఫస్ట్ బిందు 570. మీనాక్షి 541. భవ్య 534. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అంబటిపల్లి 33 మంది విద్యార్థులు 33 మంది ఉత్తీర్ణులయ్యారు. సుహా నీ 533. సుష్మ 532. వైష్ణవి 519. మార్కులు సాధించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మొత్తం విద్యార్థులు 47 మందికి గ 47 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల ఫస్ట్ శివాని 545. సెకండ్ నందిని 531. నిలిచారు. ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల 42 మంది విద్యార్థులకు 42 మంది ఉత్తీర్ణులు అయ్యారు. రమ్య 530. భార్గవి 529. మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ అంబటిపల్లి 69 మంది విద్యార్థులకు 69 ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల ఫస్టు ఉమేష్ చంద్ర 579. సాంసంగ్574. యశ్వంత్ 574. బి సైదులు 566. లోకేష్ 559 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 79 మందికి 79 మంది ఉత్తీర్ణుల య్యారు. పాఠశాల ఫస్టు పి దినాకర్ 544. శరత్ బాలు 543. సుశాంత్ రెడ్డి 541. మార్కులు సాధించారు.10వ తరగతిలో మండల స్థాయి హాజరైన విద్యార్థులు అందరూ కూడా ఉత్తీర్ణు అయ్యారు. విద్యార్థులు ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విశ్వశాంతి విజయకేతనం

## పదో తరగతిలో సత్తా చాటిన విద్యార్థులు







**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** పదో తరగతి ఫలితాల్లో సత్తుపల్లిలో గల విశ్వశాంతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి నూరుశాతం పలితాలతో ఘన విజయం సాధించారు.కె. అఖిల్ 600 మార్కులకు 574, ఆర్వాజ్ అలీ 574, జి. ఉదయ్ 556 మార్కులతోస్కూల్ స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పరీక్షలకు హాజరైన మొత్తం (20) మందిలో 12 మంది 500లకు పైగా మార్కులు సాధించారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఫలితాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు. పిల్లల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు" తెలిపారు.స్బజెక్టుల వారీగా అత్యధిక మార్కులు (100కు ). తెలుగు 99, హిందీ 95, ఇంగ్లీష్ 98, మాథ్స్ 100, సైన్స్ 96, సోషల్ 100.

## విజయవంతంగా కొనసాగుతున్న రత్నగిరి ఫౌండేషన్ అంబలి కేంద్రం



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజక వర్గంలో వేసవి కాలంలో తీవ్ర ఎండలను దృష్టిలో ఉంచుకుని నిరుపేదల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఏటా రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి,చలివేంద్రం విజయవంతంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా నేడు మంత్రి జూపల్లి కృష్ణారావు సోదరీమణి పుష్పమ్మ అంబలి కేంద్రాన్ని సందర్శించారు, అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలకు స్వయంగా అంబలి పంపిణీ చేసి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు, ఈ అంబలి కేంద్రం ద్వారా ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలకు అంబలి అందించబడుతూ, వేసవి వేడి నుండి ఉపశమనం కల్పించ బడుతొందన్నారు, ఈ కార్యక్రమంలో జూపల్లి కుటుంబ సభ్యురాలు అనితమ్మ,రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## టెన్త్ రిజల్ట్స్ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆశ్రమ, కపిల్ బాల కుటీర్ విద్యార్థినిల ప్రతిభ



**కరీంనగర్ అక్షిత బ్యూరో** కరీంనగర్ పట్టణం గాయత్రి నగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆశ్రమ విద్యార్థినిలు ప్రతిభ కనపరిచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గజ సింగవరం గ్రామానికి చెందిన ఉమారెడ్డి నిశ్విత విద్యార్థిని కపిల్ బాల కుటీర్ ఆశ్రమంలో నివాసము అంటూ శ్రీ సరస్వతీ శిశు మందిర్లో 10వ తరగతి విద్యనాభ్యసించి 570 మార్కులతో స్కూల్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. అలాగే కపిల్ బాల కుటిర్ ఆశ్రమంలో ఉంటూవిద్యను అభ్యసించిన శ్రీలక్ష్మి 562 మార్కులు, స్మైల్ శ్రీ 517 మార్కులు, ఆకాంక్ష 493 మార్కులు, వనజ 391 మార్కులు సాధించారు. ఈ పాఠశాల ఫస్ట్ ర్యాంక్ విద్యార్థిని ఉమా రెడ్డి నిశ్విత మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో తాను సాధించిన ఈ విజయం పట్ల ఆనందంగా ఉందన్నారు. గజ సింగవరం వంటి చిన్న గ్రామం నుండి వచ్చి, ఆశ్రమంలో ఉంటూ చదువుకుంటున్న తనకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాసంస్థ అండగా నిలిచిందని, క్రమశిక్షణతో పాటు చదువుపై ఆసక్తిని పెంచిన నా గురువులకు, నాపై నమ్మకం ఉంచిన పెద్దలందరికీ ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో బాగా చదువుకుని బ్యాంక్ మేనేజర్ కావాలన్నదే నా బలమైన సంకల్పం ఉందని,ఆ బాధ్యతాయుతమైన పదవిని చేపట్టి, నా తల్లిదండ్రులకు, నా గ్రామానికి , తనకు విద్యాబుద్ధులు నేర్పిన స్కూల్‌కు మంచి పేరు తీసుకువస్తానని ఉమా రెడ్డి నిశ్విత అన్నారు.

# మరింత వేగిరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్ అక్షిత బ్యూరో** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మరింత వేగిరంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొం డూర్ మండలం కొండపలకల గ్రామంలో బొంగోని కవిత-కృష్ణ, బొల్లం ఉమ-శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు బుధవారం ఆయన హాజరయ్యారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పొందిన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల నిర్మాణాలు మరింత వేగిరంగా పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి పథకం సొంతింటి కలను సాకారం చేస్తున్నదని, అందుకే ఈ పథకానికి విశేష ఆదరణ లభిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదని ఆయన చెప్పారు. అంతేకాకుండా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలు సత్వరం పరిష్కరించడం, దశల వారీ బిల్లుల చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించడం వంటి తదితర సమస్యలతోపాటు రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై గురువారం హైదరాబాద్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, ఆయా జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొంటారని డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ఈ సమావేశంలో తీసుకునే నిర్ణయాలు లబ్ధిదారులకు మేలు చేకూర్చేవిధంగా ఉంటాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కొండపలకల సర్పంచ్ మాడ లక్ష్మి-తిరుపతిరెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాములు గౌడ్, పార్టీ నాయకులు తోట శ్రీనివాస్, గడ్డం మార్కండేయ, నాగరాజు, బండి సంపత్, బండి వీరయ్య, పింగళి రవీందర్ రెడ్డి, కోంద్ర సురేష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో హయత్ నగర్

### మైనారిటీ రెసిడెన్షియ విద్యార్థినుల ప్రతిభ




**ఎల్బీనగర్ అక్షిత ప్రతినిధి:** పదవ తరగతి పరీక్షల ఫలితాలలో హయత్ నగర్ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినులు అత్యుత్తను పలితాలు సాధించారని, మొత్తం 57 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 57 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ వెవిరెడ్డి రెడ్డిజ్యోతి రెడ్డి తెలిపారు,ఉత్తీర్ణత సాధించారు. రోజు 5841600, అతీనా 579/600. మరియు రా.ఖ ముస్కాన్ 570/600. మార్కులు సాధించారు. అదే విధంగా 57 నుంది విద్యార్థినులలో కాంంపైగా 28 మంది విద్యార్థినులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వెవిరెడ్డి జ్యోతి, పాఠశాల కో ఆర్డినేటర్ డి. నవీనీత గార్లు మాట్లాడుతు విద్యార్థినుల కృషి, ఉపాద్యాయుల మార్గ దర్శకత్వం, తల్లి దండ్రుల సహకారంతోనే ఈ విజయాలు సాధ్యమది మ్యాలు అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి కదసాగిస్తామని పేర్కొన్నారు. విద్యానుల భవిష్యత్తు విజయ్ వంథంగా ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలకు ఘన విజయం

### 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత




**ఎల్బీనగర్ అక్షిత ప్రతినిధి:** హయత్‌నగర్: ఈరోజు ప్రకటించిన ఎస్ఎస్సీ (10వ తరగతి) పరీక్ష ఫలితాల్లో కుంట్లూర్‌లోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, హయత్ నగర్ బాయ్స్ విద్యార్థులు శాతం 100 ఉత్తీర్ణత సాధించి విశేష ప్రతిభ కనబర్చారు. అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపల్ నిర్మల తెలిపారు,ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నరేంద్ర, నరసింహ, అన్నపూర్ణ, అనిత, నస్రీన్ బేగం విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి మరియు పట్టుదల ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు.

**టాప్ మార్కులు సాధించిన విద్యార్థులు:**

డి. చరణ్ -- 566,పి. రాకేష్ -- 552,ఎం. కార్తిక్ -- 551,షేక్ రిజ్వాన్ -- 550 ,డేవిడ్ ఇమ్మాన్యుయేల్ -- 543,ఎండీ ముబీన్ -- 505 ,ఎం. సోఫియాన్ -- 504 ,కె. తనూజ్ -- 503.అదనంగా, 2026-27 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ వరకు ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ మరియు జైన్ మైనార్టీ కమ్యూనిటీలకు చెందిన విద్యార్థులకు ఉచిత అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.